

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 19-06-2026 | సంపుటి - 29 | సంచిక -25 | రూ : 4 | పేజీలు: 8


## పిల్లలతో ఉంటే
# ఆ ఆనందమే వేరు

- కేసీఆర్ హయాంలోనే 2023లో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను ప్రారంభించాం
- స్కూల్‌కు ఏం కావాలన్నా అడగండి
- రామానంద మెమోరియల్ మోడల్ స్కూల్ పిల్లలతో కలిసి భోజనం చేసిన కేటీఆర్

2లో





## వనమే మనం..
# మనమే వనం

2లో




- భారత్ ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో సహజ అడవులు
- ఎవరు అడ్డుపడినా అది ఆగదు
- చెరువులు కబ్జా చేసిన అక్రమార్కులపైనే 'హైడ్రా' కొరడా
- వనమహోత్సవ సభలో సీఎం

## నేటి నుంచి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

- రాష్ట్రవ్యాప్తంగా 37 సహాయ కేంద్రాలు
- కొత్తగా హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సెంటర్

2లో




## రాయదుర్గం
# భూముల వేలం పై స్టే




- భూమి దక్కించుకున్న గౌరా వెంచర్స్‌కు హైకోర్టు నోటీసులు
- ప్రత్యామ్నాయ భూమికి ఎస్‌బీఐ అంగీకరించాకే వేలం: ప్రభుత్వం, టీజీఐఐసీ
- అంగీకరించలేదని ఎస్‌బీఐ వాదన

2లో




# హైదరాబాద్‌లో భారీ కల్తీ పనీర్ దందా

- హైదరాబాద్‌లోని 45 ఫుడ్ అవుట్‌లెట్లు, 8 తయారీ యూనిట్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు
- స్టార్చ్, సింథటిక్ పాలు, ప్రమాదకర రసాయనాలతో తయారు చేసిన 825 కిలోల నకిలీ పనీర్ సీజ్
- కనీస ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ (FSSAI) లైసెన్స్ లేకుండా 'చీజ్ అనలాగ్'ను పనీర్‌గా విక్రయిస్తూ ప్రజలకు టోకరా

2లో

# శాంతి ఒప్పందంపై సంతకాలు



- ఫ్రాన్స్‌లో ట్రంప్_ _ _టెహ్రాన్‌లో పెజెష్కియాన్ నేడు అధికారికంగా సంతకాల కార్యక

2లో

## తుప్పు కత్తులతో కటింగ్
# ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ హెచ్చరిక

- తుప్పు పట్టిన కత్తులు, బ్లేడ్‌లు వాడొద్దని ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ ఆదేశాలు
- ఫుడ్ గ్రేడ్, తుప్పు నిరోధక పరికరాలే వినియోగించాలని సూచన
- లేదంటే ఆహారం కలుషితం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- క్రమం తప్పకుండా శుభ్రపరచడం, శానిటైజేషన్ చేయాలని ఆదేశం
- నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, చట్టపరమైన చర్యలని హెచ్చరిక

2లో






## తెలంగాణలో ఈ-కేబినెట్
# విధానానికి ఆమోదం

- ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం
- ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం
- ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు

2లో

## ప్రపంచ టాప్-200 ర్యాంకుల్లో భారత్‌కు మూడు చోట్లు మాత్రమే!




- క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్2027 విడుదల
- దేశంలో అత్యుత్తమ విద్యాసంస్థగా ఐఐటీ ఢిల్లీ
- ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 118వ స్థానం
- తర్వాత స్థానాల్లో ఐఐటీ బాంబే (134వ ర్యాంకు)
- మూడో స్థానంలో ఐఐటీ మద్రాస్ (170వ ర్యాంకు)
- ప్రపంచంలో ఎంఐటీకి అగ్రస్థానం

2లో

# వనమే మనం.. మనమే వనం

హైదరాబాద్: ''ప్రకృతిని పరిరక్షిస్తే... ప్రకృతే మనల్ని కాపాడుతుంది. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి రక్షించేందుకు కోట్ల సంఖ్యలో మొక్కలు పెంచుతున్నాం. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్‌సిటీలో 15 వేల ఎకరాల్లో సహజ సిద్ధమైన అటవీ వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్ ప్రజలకు కేబీఆర్ పార్కున్న తరహాలోనే ఎల్‌బీనగర్, బీఎన్‌రెడ్డి నగర్ ప్రజలకు గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌ను అందుబాటులోకి తెచ్చాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులతో కలిసి గురువారం తెలంగాణ రాష్ట్రవనమహోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. రూ.15 కోట్ల వ్యయంతో రూపొందనున్న 'ఎకో పార్కు' పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.

*** ఫ్యూచరే లేనోళ్లు.. భారత్ ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తారా?**

''గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో 116 ఎకరాలను కొందరు వ్యక్తులు కబ్జా చేస్తే.. సమర్థులైన న్యాయవాదులను నియమించి సుప్రీంకోర్టు వరకూ పోరాడి అటవీ ప్రాంతాన్ని వెనక్కి తీసుకున్నాం. దీంతో 434 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ అందుబాటులోకి వచ్చింది. భవిష్యత్తులో ఫార్చ్యూన్ 500 కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించనున్న భారత్ ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తామంటూ కొందరు ప్రగల్భాలు పలుకుతున్నారు. మళ్లీ కాలుష్యాన్ని పెంచే ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారు. ఫ్యూచరే లేనివాళ్లు ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తారట. ఈసారి వాళ్లు ఇటువైపు వస్తే.. ప్రజలే తరిమికొట్టాలి. సిరీస్ కంపెనీ కాలుష్యంతో ఏళ్ల తరబడి ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఆ కంపెనీ బంద్ అయ్యాకే బోరు నీళ్లు వాడుకుంటున్నాం. ఇక్కడ 15 వేల ఎకరాల్లో అడవులను పెంచుతుంటే.. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌కు వెళ్లి కేసులు వేస్తున్నారు. ఎవరు అడ్డం పడినా భారత్ ఫ్యూచర్‌సిటీ ఆగదు.

*** కుంటలు, పార్కులను కబ్జా చేస్తే హైడ్రా ఊరుకోదు**

ప్రతిపక్ష నాయకులు హైడ్రాను భూతంగా చూపించి పబ్బం గడుపుకొంటున్నారు. చెరువులు, కుంటలు, పార్కులను కబ్జా చేస్తే హైడ్రా ఊరుకోదు. కబ్జాకోరులు వాటిని ఆక్రమించుకోవడం వల్లే మన ఇళ్లల్లోకి మురుగు, వరద వస్తున్నాయి. కొన్నేళ్ల కిందట కురిసిన భారీ వర్షాలకు సరూర్‌నగర్‌లో బస్తీలకు బస్తీలే కొట్టుకుపోయాయి. భవిష్యత్తులో అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైడ్రా ద్వారా కబ్జాలను తొలగిస్తున్నాం. హైడ్రా అధికారులు పేదల ఇళ్లు కూల్చేస్తారంటూ అవాకులు చెవాకులు పేలుతున్న వారు.. ఒక్క ఇల్లు కూల్చినట్టు చూపించగలరా? చెరువులు, కుంటలను మూసేయడం, ఆక్రమణల కారణంగానే ఢిల్లీ, ముంబయి, బెంగళూరు వంటి నగరాలు ఒక్క వర్షానికే వణికిపోతున్నాయి. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితులు రాకుండా కార్యాచరణ రూపొందిస్తున్నాం.

*** కాలుష్యాన్ని తగ్గించేందుకే మూసీ ప్రక్షాళన**

హైదరాబాద్ నుంచి నల్గొండ వరకూ మూసీనదిలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రక్షాళన చేపట్టాం. దీన్ని వ్యతిరేకిస్తున్న ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే అప్పుడు మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ఛైర్మన్‌గా ఎందుకున్నారు? గండిపేట నుంచి గౌరెల్లి వరకూ 55 కిలోమీటర్ల మేర మూసీనదిని ప్రక్షాళన చేసి తీరుతాం. నేను మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎల్‌బీనగర్ ప్రజలు 32 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చారు. ఇప్పుడు వారికి అండగా ఉంటా.. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులిస్తా. నా సొంత గ్రామం కొండారెడ్డిపల్లెకు వెళ్లినప్పుడు ఎలాంటి



అనుభూతి కలుగుతుందో.. ఎల్‌బీనగర్‌కు వస్తే అలాంటి అనుభూతే కలుగుతుంది'' అని సీఎం అన్నారు.

## నేటి నుంచి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈ నెల 19వ తేదీ నుంచి స్లాట్ బుక్ చేసుకోవచ్చు. 22వ తేదీ నుంచి పది, ఇంటర్ విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలి. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి కొత్తగా శాతవాహన వర్సిటీ పరిధిలోని హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సైతం సెంటర్‌ను కేటాయించినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తయితేనే కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా సీటు కోసం పోటీపడేందుకు అవకాశం ఉంటుంది. 25వ తేదీ నుంచి విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాలలు, కోర్సులను ఎంచుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు.

**ఇదీ షెడ్యూల్...**

* జూన్ 1928: ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడం
* 2229: ధ్రువపత్రాల పరిశీలన
* జూన్ 25జులై 1: వెబ్ ఆప్షన్ల ఎంపిక
* జులై 4వ తేదీలోపు: మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు
* జులై 57: అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవడం.. లేదంటే మాక్ కౌన్సెలింగ్ ఆప్షన్లే ఫైనల్
* జులై 10లోపు: మొదటి విడత సీట్ల కేటాయింపు

**24వ తేదీ నాటికి స్పష్టత..**

ఈసారి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలో కనీస అర్హత మార్కులు సాధించిన వారు 1,44,704 మంది. సాధారణంగా ప్రతి ఏటా 90 వేల నుంచి 95 వేల మంది కౌన్సెలింగ్‌కు హాజరవుతుండగా దాదాపు 80 వేల మంది సీట్లు పొందుతున్నారు. గత ఏడాది కన్వీనర్ కోటా కింద సుమారు 92 వేల సీట్లు ఉండనున్నాయి. సీట్ల పూర్తి వివరాలు ఈ నెల 24వ తేదీ నాటికి తేలనుంది.

*** వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్**

కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ప్రభుత్వం ఏ విద్యార్థికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తుంది. తహసీల్దారు ఇచ్చిన తాజా ఆదాయ సర్టిఫికెట్‌ను ధ్రువపత్రాల పరిశీలన సందర్భంగా అధికారులకు సమర్పిస్తేనే బోధనా రుసుములు పొందేందుకు విద్యార్థులు అర్హులు. గ్రామీణ, పట్టణ, నగర.. అన్ని ప్రాంతాలవారికీ ఇదే నిబంధన వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు ఎంత ఉన్నా ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివి, ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించిన వారికి కూడా పూర్తి బోధనా రుసుములను ప్రభుత్వమే చెల్లిస్తుంది. 10 వేలలోపు ర్యాంకు పొందిన వారికి మాత్రమే సామాజికవర్గాలతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది.

## రాయదుర్గం భూముల వేలం పై స్టే

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం పన్‌మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 5 ఎకరాల భూమి వేలానికి సంబంధించి మే 6న జారీ చేసిన ఇవేలం నోటిఫికేషన్, తదనంతర ప్రక్రియను మూడు వారాలపాటు నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వేలంలో ఎకరం రూ.237 కోట్ల చొప్పున ఐదెకరాలు దక్కించుకున్న గౌరా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లెటర్ ఆఫ్ అవార్డు జారీ చేశారన్న వాదనను పరిగణనలోకి తీసుకుని స్టే ఉత్తర్వులిచ్చింది. గౌరా వెంచర్స్‌కూ నోటీసులిచ్చింది. మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వం, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)ను ఆదేశిస్తూ వాయిదా వేసింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తో పాటు, వినతిపత్రం తిరస్కరణ, విక్రయాన్ని సవాలు చేస్తూ ఎస్‌బీఐ దాఖలు చేసిన మూడు పిటిషన్‌లపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ సుదీర్ఘ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి స్పందిస్తూ ఉపాధి కల్పనలో భాగంగా పరిశ్రమలకు భూములు కేటాయిస్తారని, మీరు రియల్ ఎస్టేట్ అభివృద్ధికి అప్పగిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ఐదెకరాల భూమిని పొందిన కంపెనీ ఉపాధి కల్పిస్తుందా? రియల్ ఎస్టేట్ కోసమా అని అడిగారు. ''ఎస్‌బీఐ నుంచి భూమిని స్వాధీనం చేసుకున్న తరువాత వేలం నోటిఫికేషన్ జారీ చేశారా? భూకేటాయింపును రద్దు చేసినట్లయితే ఎస్‌బీఐ చెల్లించిన సొమ్మును ఇవ్వకుండా వేలం ఏ ప్రాతిపదికన నిర్వహించారు'' అని ప్రశ్నించారు. అంతకుముందు ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి, టీజీఐఐసీ తరఫున ఎస్.నిరంజన్‌రెడ్డి, ఎస్‌బీఐ తరఫున అదనపు సొలిటర్ జనరల్ ఎన్. వెంకటరామన్, సీనియర్ న్యాయవాది బి.ఎస్. ప్రసాద్‌లు సుదీర్ఘ వాదనలు వినిపించారు.

*** వాస్తవాలు వెల్లడించని ఎస్‌బీఐ: ఎస్. నిరంజన్‌రెడ్డి**

టీజీఐఐసీతో చర్చించి ప్రత్యామ్నాయ భూమికి అంగీకరించిన విషయాన్ని పిటిషన్‌లో ఎస్‌బీఐ ప్రస్తావించలేదు. మే 4న జరిగిన సమావేశంలో తాజాగా డీపీఆర్ సమర్పిస్తే 2.57 ఎకరాలను శేరిలింగంపల్లి మండలంలో కేటాయించడానికి టీజీఐఐసీ అంగీకరించింది. ఆ తరువాతే వేలం నోటిఫికేషన్ జారీ అయింది. 19న వేలం నోటిఫికేషన్‌పై పిటిషన్ వేసింది. 2010లో రూ.100 కోట్ల భూమిని రూ.13 కోట్లకే కేటాయించారు. నిర్మాణాలు చేపట్టకపోవడంతో కేటాయింపు రద్దు చర్యలు ప్రారంభమయ్యాయి.

## శాంతి ఒప్పందంపై సంతకాలు

మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించేందుకు ఉద్దేశించిన శాంతి ఒప్పందంపై అమెరికా, ఇరాన్ అధ్యక్షులు సంతకాలు చేశారు. దీంతో ఒప్పందం తక్షణమే అమలులోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం హార్ముజ్ జలసంధిని ఇరాన్ తెరుస్తుంది. అదే విధంగా ఇరాన్ ఓడరేవులపై విధించిన దిగ్బంధాన్ని అమెరికా ఎత్తివేస్తుంది. ఇరాన్ పునర్నిర్మాణానికి 300 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందుతుంది. ఇరాన్‌పై విధించిన అన్నిరకాల ఆంక్షలను అమెరికా తొలగిస్తుంది. అయితే శాంతి ఒప్పందంలో ఇరాన్ అణు కార్యక్రమం ప్రస్తావన లేదు. దీనిపై కాల్పుల విరమణ అమలులో ఉండే 60 రోజుల కాలంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరైన సందర్భంగా ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. ఈ ఒప్పందం 'ఆర్థిక విపత్తు'ను తప్పిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇరాన్‌తో తుది ఒప్పందం కుదరని పక్షంలో ఆ దేశంపై బాంబు దాడులు తప్పవని హెచ్చరించారు. శాంతి ఒప్పందంపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ బుధవారమే సంతకం చేశారని టెహ్రాన్ ధృవీకరించింది. అయితే అమెరికాపై తన అపనమ్మకం అలాగే ఉండిపోయిందని, టెహ్రాన్ వేలు ట్రిగ్గర్ పైనే ఉన్నదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, చర్చల ప్రతినిధి మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ చెప్పారు. అమెరికా కనుక తన హామీలను నెరవేర్చని పక్షంలో తాము వాటికి కట్టుబడి ఉండబోమని స్పష్టం చేశారు. వర్సైల్లెస్ ప్యాలెస్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఇచ్చిన విందు సందర్భంగా ఎంఓయూ హార్డ్ కాపీపై ట్రంప్ సంతకం చేశారు. ఆ సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆయన వెనకే నిలుచుని ఉన్నారు. ట్రంప్ సంతకం చేసిన ఒప్పంద పత్రాన్ని అధికారులు ఇరాన్‌కు పంపారు. దానిపై టెహ్రాన్‌లో పెజెష్కియాన్ సంతకం చేస్తుండగా తీసిన చిత్రాలను ఇరాన్ ప్రభుత్వ మీడియా ఐఆర్ఎన్ఏ ప్రచురించింది.

## ప్రపంచ టాప్200 ర్యాంకుల్లో భారత్‌కు మూడు చోట్లు మాత్రమే!

ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల పనితీరును అంచనా వేసే క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్2027 విడుదలయ్యాయి. ఈ జాబితాలో భారత్‌కు చెందిన కేవలం మూడు విద్యాసంస్థలకే టాప్ 200లో స్థానం లభించింది. దేశంలో అత్యుత్తమ విద్యాసంస్థగా ఐఐటీ ఢిల్లీ నిలవగా, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 118వ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాదితో పోలిస్తే ఐదు స్థానాలు మెరుగుపర్చుకుంది. భారత్ నుంచి రెండో స్థానంలో ఐఐటీ బాంబే (134వ ర్యాంకు), మూడో స్థానంలో ఐఐటీ మద్రాస్ (170వ ర్యాంకు) నిలిచాయి. టాప్200లో చోటు దక్కించుకున్న భారతీయ సంస్థలు ఇవి మాత్రమే కావడం గమనార్హం. ఇక ఐఐటీ ఖరగ్‌పూర్ 205వ స్థానం, ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ కాన్పూర్ 221వ స్థానాల్లో నిలిచాయి. పరిశోధనల ప్రభావం, విద్యా ఖ్యాతి, ఉద్యోగ అవకాశాలు, అంతర్జాతీయ పరిశోధన భాగస్వామ్యాలు, సుస్థిరత వంటి అంశాల ఆధారంగా ఈ ర్యాంకులను నిర్ణయిస్తారు. ఈ ప్రమాణాల్లో ఐఐటీ ఢిల్లీ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ముఖ్యంగా పరిశోధనా పత్రాల ప్రస్తావనల (సైటేషన్స్) విభాగంలో అత్యధిక మార్కులు సాధించింది. భారతీయ విశ్వవిద్యాలయాల్లో ఢిల్లీ యూనివర్సిటీ 332వ స్థానం, ఐఐటీ రూర్కీ 335వ స్థానం, ఐఐటీ గువాహటి 349వ స్థానం దక్కించుకున్నాయి. అన్నా యూనివర్సిటీ, జేఎన్‌యూ, బిట్స్ పిలానీ, వీఐటీ వంటి సంస్థలు కూడా జాబితాలో చోటు సంపాదించాయి. ప్రపంచ స్థాయిలో మాత్రం అమెరికాకు చెందిన మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) మరోసారి అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. వరుసగా 15వ ఏడాది నంబర్‌వన్‌గా నిలిచిన ఎంఐటీకి 100కి 100 స్కోరు లభించింది. రెండో స్థానంలో ఇంపీరియల్ కాలేజ్ లండన్, అదే స్కోరుతో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిలిచాయి. ఆ తర్వాత యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ వర్సిటీ వరుస స్థానాల్లో నిలిచాయి.

## తెలంగాణలో ఈ-కేబినెట్ విధానానికి ఆమోదం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశాలను డిజిటల్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విధానం అమలు కోసం రూ.2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలులో ఉన్న క్యాబినెట్ డిజిటల్ విధానాన్ని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేయనున్నారు.

**ప్రధాన అంశాలు:**

* నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సర్వీసెస్ ఇన్‌కార్పొరేటెడ్ (NICSI)తో చర్చలు జరిపి సాఫ్ట్‌వేర్‌ను అనుకూలీకరిస్తున్నారు.
* తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీడీటీఎస్)ను నోడల్ ఏజెన్సీగా నియమించారు.
* ప్రాజెక్టు మొదటి విడతగా రూ.20 లక్షల నిధులు విడుదల చేశారు.
* ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించవచ్చు.
* క్యాబినెట్ నోట్స్, ప్రతిపాదనలు, నిర్ణయాలు పూర్తిగా డిజిటల్ రూపంలో ఉంటాయి.
* ఈ విధానం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకత, సౌలభ్యాన్ని పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డేటా లీకేజీ, హ్యాకింగ్ నివారణకు ప్రత్యేక లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు, బలమైన సెక్యూరిటీ వ్యవస్థలను అమలు చేయనున్నారు.



## పిల్లలతో ఉంటే ఆ ఆనందమే వేరు

హైదరాబాద్ : పిల్లలతోని గడిపినప్పుడు వచ్చే ఆనందం వేరే ఏ సందర్భంలో రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పిల్లల్లో ఎటువంటి కల్మషం ఉండదన్నారు. బేగంపేటలోని స్వామి రామానంద మెమోరియల్ మోడల్ స్కూల్‌లో గురువారం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 2023లోనే కేసీఆర్ హయాంలో సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభించామని గుర్తు చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి సేవలను ప్రశంసించారు.

*** వాణీదేవికి 240 మంది మనవరాళ్లున్నారు..**

వాణీదేవికి 240 మంది మనవరాళ్లు ఉన్నారు. వారే ఈ పిల్లలు. ఇక్కడ చక్కటి ప్రాంగణం, ఆహ్లాదకర వాతావరణం ఉంది. ఇంత చిన్న కార్యక్రమానికి ఎందుకు పిలిచారో అనిపించింది. కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత ఇది ఎంత మంచి కార్యక్రమమో అర్థమైంది. ఇక్కడ బలహీన వర్గాల నుంచి వచ్చిన పిల్లలున్నారు. వారందరికీ పౌష్టికాహారం అందించాలన్న సదుద్దేశంతో తలసాని ట్రస్టు తరఫున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని కేటీఆర్ పేర్కొన్నారు.

**పీవీ అంత గొప్పగా ఎదగాలి..**

ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మాకు తప్పకుండా మళ్లీ అవకాశం వస్తుంది. అప్పుడు ఇంకా మెరుగ్గా పని చేస్తం. ఇక్కడ అదనపు తరగతి గదులు, గ్రంథాలయంతో పాటు ఇంకా ఇతర ఏం కావాలన్నా నాకుగానీ, తలసానికి గానీ తెలియజేయండి. పిల్లలూ.. మీరు గొప్పవాళ్లు కావాలి. పీవీ నరసింహారావు అంత ఎదగాలి. 16 భాషలు అనర్గళంగా మాట్లాడే అసాధారణ ప్రతిభ కలిగిన వ్యక్తి ఆయన. చాలా గొప్ప నాయకుడు. భారత జాతి మొత్తం ఎప్పటికీ మరవలేని నేత. ఆయనంత గొప్పగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ట్రస్టులో పని చేస్తున్న వారందరికీ కేటీఆర్ అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీ కల్తీ పనీర్ దందా

హైదరాబాద్: నగరంలో మరో భారీ కల్తీ బాగోతం వెలుగుచూసింది. మనం ఎంతో ఇష్టంగా, ఆరోగ్యానికి మంచిదని తినే పనీర్ వెనుక ఉన్న చీకటి కోణం బయటపడింది. నగరంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో ఏకంగా 825 కిలోల కల్తీ పనీర్ పట్టుబడింది. 'లో ఫ్యాట్', 'ఫ్రెష్ పనీర్' లేబుల్స్‌తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఎక్కడెక్కడ దాడులు జరిగాయంటే.. నగర వ్యాప్తంగా సుమారు 45 ఫుడ్ అవుట్‌లెట్లు, 8 తయారీ యూనిట్లపై అధికారులు ఏకకాలంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం స్థానికంగానే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా ఈ నకిలీ పనీర్ హైదరాబాద్‌కు భారీగా సరఫరా అవుతున్నట్లు అధికారులు గుర్తించారు.

**అసలు ఇందులో ఏముంది?**

ఈ కల్తీ పనీర్‌ను ఎలా తయారు చేస్తున్నారో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. నిజమైన పాలకు బదులుగా నాణ్యతలేని సింథటిక్ పాలు, స్టార్చ్, నాన్‌మిల్క్ ఫ్యాట్స్, ప్రమాదకరమైన రసాయనాలను కలిపి దీనిని తయారు చేస్తున్నారు. దీనికి ఎలాంటి FS SAI లైసెన్సులు లేవు. మ్యానుఫ్యాక్చరింగ్ లేదా ఎక్స్‌పైరీ డేట్ వివరాలు లేకుండానే ఈ "చీజ్ అనలాగ్" మార్కెట్లోకి గుట్టుచప్పుడు కాకుండా వచ్చేస్తోంది.

## తుప్పు కత్తులతో కటింగ్ ఎఫ్ఎస్ఎస్ఏఐ హెచ్చరిక

ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడమే లక్ష్యంగా భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు ఆహార తయారీ, ప్రాసెసింగ్, స్లైసింగ్, ప్యాకేజింగ్ కార్యకలాపాల్లో ఫుడ్ గ్రేడ్, తుప్పు నిరోధక కత్తులు, బ్లేడ్‌లు, ఇతర సేఫ్ కటింగ్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలని సూచించింది. కొన్ని ఆహార సంస్థలు తుప్పు పట్టిన, పగుళ్లు ఉన్న, రంగు ఊడిపోయిన లేదా దెబ్బతిన్న కత్తులు, బ్లేడ్‌లు ఉపయోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. ఇలాంటి పరికరాల వల్ల ఆహారంలో భౌతిక, రసాయన, సూక్ష్మజీవుల కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆహార భద్రత నిబంధనల ప్రకారం ఫుడ్ తయారీలో వాడే పరికరాలు విషపూరితం కాని, తుప్పు పట్టని, నాణ్యమైన పదార్థాలతో తయారై ఉండాలని స్పష్టం చేసింది. కత్తులు, బ్లేడ్‌లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడంతో పాటు వాటిపై తుప్పు, పగుళ్లు, విరిగిన భాగాలు లేకుండా చూసుకోవాలి.

# కలెక్టర్, ఎస్పీ చొరవతో.. ట్రిపుల్ ఐటి విద్యార్థినికి మెరుగైన వైద్యం




ప్రజాస్ఫూర్తి, భైంసా ; బాసర ట్రిపుల్ ఐటీలో బుధవారం జరిగిన ఘటనలో విద్యార్థిని తీవ్ర గాయాలు పాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. విద్యార్థిని నిజామాబాద్ ఆస్పత్రికి తరలించినప్పటికీ గాయాలు, నొప్పి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి విద్యార్థికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పంపేందుకు చర్యలు తీసుకున్నాట్లు సమాచారం. దీంతో విద్యార్థికీ నిజామాబాద్ ఆస్పత్రి నుంచి బుధవారం రాత్రి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకోవడంతోనే విద్యార్థికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్టు తెలుస్తుంది.

# విట్టోలి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన పరిపాలనా సేవలను మరింత సమర్థవంతంగా,అందించేందుకు నూతన పంచాయతీ భవనం ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం గ్రామంలో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇళ్లను సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఆనందదాయకమైన విషయమని పేర్కొంటూ, పేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల నాయకులు, గ్రామ పెద్దలు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వినతి



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : పూర్వ ఉమ్మడి రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలోని ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సరఫరా, పెండింగ్ యూజీడీ పనులు , డ్రైనేజీ నిర్వహణ సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి రంగారెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం ఉమ్మడి రంగారెడ్డి నగర్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులను మాజీ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాయకురాళ్లు, కాలనీల ప్రజలతో కలిసి జిడిమెట్ల లోని వాటర్ వర్క్స్ మేనేజర్ పూజిత ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సరిపడా పరిమాణంలో , సమయానికి మంచి నీటి సరఫరా అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న యూజీడీ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి సమస్యలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాయకురాళ్లు, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు మెంటార్ షిప్ కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:2026 27 విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అన్న అక్క" మెంటార్ షిప్ కార్యక్రమం గురువారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల సూర్యాపేట యందు కళాశాల ప్రిన్సిపల్ సుజాత అధ్యక్షతన కళాశాల నోడల్ ఆఫీసర్స్ మరియు డిప్లమా చివరి సంవత్సరం చదివే విద్యార్థినులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసినది. ఇది డిప్లమా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉద్దేశించబడిన ఇంటర్న్‌షిప్ కార్యక్రమం. విద్యార్థులు సమీప ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు కృత్రిమ మేధా, డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ టూల్స్, ఆధునిక సాంకేతికత మరియు సాంకేతిక సురక్షిత వంటి అంశాలపై జూలై 1 నుండి 30 గంటల పాటు బోధించాల్సి ఉంటుంది. దీనికిగాను ప్రతి విద్యార్థికి ఒక అకాడమిక్ క్రెడిట్ ను కూడా ఇస్తారు. మాస్టర్ ట్రైనర్ గా పి. రత్తయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ సిఎస్ ఇ డిపార్ట్‌మెంట్, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ ఆఫీసర్స్ ఎన్. సురేష్, బి. అన్వేష్ మరియు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

# చినుకు జాడ లేదు.. చింత తీరలేదు..

* **వర్షం జాడలేక పోవడంతో రైతుల్లో కలవరం**




ప్రజాస్ఫూర్తి, భైంసా : ఖరీఫ్ సాగుకు కష్టాలు మొదలయ్యాయి.అనేక ఆశలతో పంట సాగును ప్రారంభించాలని భావించిన అన్నదాతలకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాల జాడ లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించారు. కాలం కనికరిస్తుందనే ఆశలతో అనేకమంది మంది రైతులు పంట సాగుకు సిద్ధమవుతున్నారు. జూన్ ప్రారంభంలో కురిసిన ఒకటి రెండు వర్షాలకే అనేకమంది మంది రైతులు విత్తనాలు వేశారు. కానీ సరైన వర్షాలు లేవనే కారణంగా ఇంకా అనేకమంది రైతులు చినుకు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. వానాకాలం ప్రారంభమై ఇప్పటికే పక్షం రోజులు ముగిసిపోగా.. వర్షం జాడలేకపోవడంతో అన్నదాతలు కలవర పడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 80శాతం మంది రైతులు వర్షాధారం మీదనే ఆధారపడి పంటలు పండిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 17లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుండగా.. ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది 5.91లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుండగా.. అత్యధికంగా పత్తి సాగు 4.61ఎకరాల్లో వేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మిగితావి వివిధ పంటలు సాగులోకి రానున్నాయి. ప్రతి ఏటా జూన్ ప్రారంభం లోనే వర్షాలు రావడంతో రైతులు విత్తనాలు వేసేవారు.కానీ ఈ సారి ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాల మీద నమ్మకంతో ఇప్పటికే కొంతమంది రైతులు విత్తనాలు వేయగా.. ఇంకా మిగితా వారు వర్షాల రాక కోసం చూస్తున్నారు. కాగా పది రోజుల క్రితం విత్తనాలు వేయగా వర్షాలు రాకపోవడంతో మొలకెత్తడం పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో వర్షాలు రాకపోతే భూమిలో వేసిన విత్తనాలు మొలకెత్తడం కష్టమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**జూన్ 21న వర్షా లు..?**

రాష్ట్రంలోకి ఇప్పటికీ నైరుతి రుతు పవనాలు ప్రవేశించినప్పటికీ ఎల్ నినో కారణంగా వాటి ప్రభావం ఏ మాత్రం కనిపించడం లేదు. ఈనెల 21వరకు పూర్తి స్థాయిలో వర్షాలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. విత్తనాలు వేసేందుకు ఇంకా సమయం ఉందని అంటున్నారు. కాగా వర్షాకాలం ప్రారంభమై పక్షం రోజుల పైనే అవుతున్నా ఎండల ప్రభావం మాత్రం తగ్గడం లేదు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎండాకాలాన్ని తలపిస్తున్నాయి. రోజు సగటున 40డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతుండం.. భరించలేని ఉక్కపోత కారణంగా జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

# వర్షం కోసం గ్రామ దేవతలకి ప్రత్యేక పూజలు

* **గ్రామ దేవతల ఆశీర్వాదంతో గ్రామ సుభిక్షంగా ఉండాలి**
* **ఖానాపూర్ సర్పంచ్ బల్ధ మల్లేశం**





సిద్దిపేట, ప్రజాస్ఫూర్తి : వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రకృతి కరుణించాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలు ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు నీటితో నిండిన బిందెలను ఉంచి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు అనంతరం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బల్ధ మల్లేశం మాట్లాడుతూ వర్షాల కోసం గ్రామస్థులు అంతా ఒక్కటై భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలను ప్రార్థించడం ఆనందంగా ఉందన్నారు. ఎండల తీవ్రత తగ్గి, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరికీ మంచి పంటలు రావాలని దేవుళ్ళను కోరినట్టు తెలిపారు.గ్రామంలో పంటలు బాగా పండితేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ప్రకృతి పట్ల గౌరవంతో ఉండాలని తెలిపారు.గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషం అని, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం కార్యక్రమం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జామండ్లపల్లిలో వన మహోత్సవం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, లు మొక్కలు నాటి నీరు పోశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, జిల్లాలో శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాలు వ్యవసాయ 1లక్ష, 60 వేల మొక్కలు, బీసీ వెల్ఫేర్ 5వేలు, పంచాయతీరాజ్ 30 వేలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 31 లక్ష 40 వేలు , ఎక్సైజ్ 60 వేలు, ఫారెస్ట్ 4. లక్షల 50 వేలు, మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ 5 వేలు, హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ 1 లక్ష 30 వేలు, పరిశ్రమల శాఖ 7 వేలు, ఇంటర్ కాలేజ్ ఎడ్యుకేషన్ 3 వేలు, ఇరిగేషన్ 11 వేలు, మైనారిటీ వెల్ఫేర్ 5 వేలు, మున్సిపల్ అథారిటీస్ 2. లక్షల 50 వేలు, పోలీస్ 60 వేలు, రోడ్లు భవనాల శాఖ 10 వేలు, పాఠశాల విద్యాశాఖ 15 వేలు,గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ 10 వేలు,మొత్తం 43 లక్షల 51 వేల మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా హార్టికల్చర్ అధికారి జినుగు మరియాన్న, ఫారెస్ట్ రేంజర్ అధికారి సురేష్, స్థానిక కౌన్సిలర్లు రజిత, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరో వార్డును సమస్యలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : బేతోలు గ్రామంలోని పీరీల కొట్టం వద్ద ఉన్న ప్రైవేటు స్థలంలో ముళ్ల పొదలు, పిచ్చి చెట్లు విస్తారంగా పెరిగి ఉండటంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల విషపురుగులు సంచరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంకటేశ్వర్ల చెరువు అలుగులో చెత్త,చెదారం, ఉండడంతో వర్షాకాలం ముత్తటి అలుగు పోయడం వల్ల బీసీ కాలనీ చెత్తా చెదారంతో మురుగు నీరు చేరి అనారోగ్యాలకు గురవుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. ఎస్సీ కాలనీ,తండాలలో డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండి ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం అస్తవంగా ఉంది సక్రమంగా చెత్త బండి రావడం లేదు అని తెలిపారు.భజన తండా మాన్సింగ్ తండా లో మిషన్ భగీరథ రెండు వాటర్ ట్యాంకులు ఉన్న ఒకరోజు కూడా గుప్పెడు నీళ్లు కూడా తాగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా బావి నీరే తాగుతున్నామని తెలిపారు. అప్పటి కాంట్రాక్టు మిషన్ భగీరథ పనులు నాసిరకంగా ఇష్ట వచ్చినట్టుగా వదిలేశారు.మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందియాలని కోరారు. గ్రామంలో పైపులు పగిలి కొందరికి నీళ్లు రావటం లేదని మరమ్మతులు చేయించాలని కోరారు.అమృత్ 2.0 మంచినీటి పథకం ద్వారా పైపులైన్ పనుల కోసం సీసీ రోడ్లను డ్యామేజ్ చేస్తూ ఇష్ట రాజ్యాంగ కాంట్రాక్టు తో వ్వు తున్నారని తెలిపారు. కమిషనర్ వార్డులో సమస్యలను త్వరలోనే పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మున్సిపల్ వివిధ శాఖల సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు బుక్య రాంజీ, షేక్ యూసుఫ్,షేక్ ఖాదర్ బాబా,గడ్డపాటి సంతోష్,ఏర్పుల హుస్సేన్,గద్దపాటి వేణు,షేక్ జావిద్,షేక్ ఖాజీ,పాల్వాయి రమేష్, గుగులోతు కిషన్ పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీ మరో గుడ్‌న్యూస్..
# డైట్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్

హైదరాబాద్ : తెలంగాణలో నిరుద్యోగులకు టీజీపీఎస్సీ (TGPSC) శుభవార్త చెప్పింది. ఇటీవల పలు ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు విడుదల చేసిన టీజీపీఎస్సీ.. తాజాగా పాఠశాల విద్యాశాఖ పరిధిలోని డైట్ కళాశాలల్లో సీనియర్ లెక్చరర్స్, లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు జూన్ 24 నుంచి జులై 29వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. నవంబర్‌లో ఈ పరీక్ష జరిగే అవకాశం ఉంది. టీజీపీఎస్సీ మొత్తంగా 86 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. వీటిలో సీనియర్ లెక్చరర్లు 23 కాగా, వివిధ సబ్జెక్టులకు సంబంధించి 63 లెక్చరర్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 2026 జులై 1 నాటికి కనీసం 18 ఏళ్లు పూర్తయి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితిని 44 ఏళ్లుగా పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం వివిధ కేటగిరీలకు వయో పరిమితిలో సడలింపు ఉంటుంది. లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి జోన్‌ల వారీగా పోస్టుల ఖాళీలు, వయో పరిమితి, వేతనం, పరీక్ష సిలబస్ తదితర వివరాలను https://www.tgpsc.gov.in వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

# పెజ్జోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల పునః ప్రారంభం




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : నల్లగొండ పట్టణంలోని ఎస్ ఎల్ బి సి ప్రాంతంలో ఉన్న బ్లూమింగ్ బడ్స్ పాఠశాలను గురువారం మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఘనంగా పునః ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ బిషప్ కరణం ధమన్ కుమార్. ఈ సందర్భంగా నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ పెజ్జోని స్థాపించిన సంస్థ ద్వారా జరుగుతున్న సేవలను కొనియాడుతూ, వారి తదనంతరం సేవలను కొనసాగుతున్న ఎఫ్ ఎస్ ఐ సిస్టర్స్ ను అభినందించారు. ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య పరిసర ప్రాంతాల్లోని చిన్నారులకు విస్తరించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. బిషప్ కరణం ధమన్ కుమార్ మాట్లాడుతూ బాల్యం నుంచే క్రమశిక్షణతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి నగర డిప్యూటీ మేయర్ మహ్మద్ అష్రఫ్ అలీ , కథిడ్రల్ పారిష్ ప్రీస్ట్ బాలస్వామి, మాజీ వార్డు సభ్యులు జానయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు పసల శౌరయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. లెప్రసీ హెల్త్ సెంటర్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ అంబిక, సిస్టర్ సిసిలీ, సిస్టర్ ఈవ, సిస్టర్ ఆరోక్య మేరి పెజ్జోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లీమా, సిబ్బంది సిస్టర్ గోరెటీ, సిస్టర్ క్రిస్టీనా, సిస్టర్ కాథరిన్, సిస్టర్ జీనత్, పాఠశాల చిన్నారులు, తల్లి దండ్రులు ఇతరులు పాల్గొని చిన్నారులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.

# సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ నియామకం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ప్రకటించారు. బుధవారం సాయంత్రం వారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులకు నియామక పత్రాలను బెలిదె శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని , అందుకోసం కమిటీ సభ్యులందరూ తమ వంతు సహకారాన్ని అందించాలని అన్నారు.

**ఆర్యవైశ్య సంఘం పట్టణ నూతన కమిటీ**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా బిక్కుమళ్ల కృష్ణ, సహాయ కార్యదర్శి గా సోమ ప్రవీణ్, అదనపు కార్యదర్శి గా గుండా వెంకన్న (సుమన్), పొలిటికల్ చైర్మన్ గా రాచకొండ శ్రీనివాస్ , మహిళా విభాగం అద్యక్షురాలు గా మిట్టపల్లి శ్రీదేవి, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా బెలిదె రాధ, గౌరవ సలహాదారులుగా వుప్పల సత్యనారాయణ, మిట్టపల్లి రమేష్, ఉపాధ్యక్షులు గా కుంచపర్తి రాజశేఖర్, దోగుపర్తి ప్రవీణ్ లకు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు నియామక పత్రాలను అందజేశారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సాధించాలి

* **జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు ఈ పంట వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జూమ్ మీటింగ్ ద్వారా ఉద్యాన శాఖకు సంబంధించిన పథకాలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 202627 గాను నిర్దేశించిన లక్ష్యాలను గురించి సమీక్షించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ పథకం ను పంటమార్పిడి లో భాగంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. కోతులు మరియు అడవి పందుల బెడద ఉండదు కనుక రైతులను ఆయిల్ పామ్ సాగు దిశగా అడుగులు వేయించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన తర్వాత నాలుగవ ఏడాది నుండి కాపు మొదలై ౩౦ ఏళ్ల పాటు ప్రతి సంవత్సరం ఆదాయం పొందవచ్చునని ,రవాణా, మార్కెటింగ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు కేటాయించిన కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుందని. ఒక ఎకరానికి సుమారు 10 నుండి 12 టన్నుల దిగుబడి వస్తుంది కనుక దీని ద్వారా సంవత్సరానికి ఒక ఎకరానికి సుమారు రూ.1,20,000/ నుండి రూ.1,50,000/ వరకు నికర ఆదాయం పొందవచ్చు కనుక రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చుకుని ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి కె. హేమలత, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

## మహిళా శిశు వికాస కేంద్రం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఆలేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోమహిళా శిశు వికాస కేంద్రా ప్రారంభోత్సవం ఏర్పాట్లను స్థానిక సంస్థల ఆదరణ కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు, గదుల ఏర్పాటు, అవసరమైన ఫర్నిచర్, మహిళలు మరియు చిన్నారులకు అందించనున్న సేవలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మహిళలు, చిన్నారుల సంక్షేమం మరియు సాధికారతకు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథులకు,ప్రజలకు,ప్రజానిధులకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , ఆలేరు ఎంపీడీవో , మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: గురువారం ఆలేరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదులు, విద్యార్థుల హాజరు, భోజనశాల, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మొత్తం ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు , మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు,ఆహార నాణ్యత మరియు నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీల సంక్షేమానికి కృషి

**: డిఎస్పి అరుణ్ కుమార్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలోని వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని, ఆదివాసీలు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని డీఎస్పీ అరుణ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం దుమ్ముగూడెం మండలం గడ్డమడుగు గొత్తికోయ గూంపు,కొత్తపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ విజెన్స్ ప్రాంతాల్లోని యువత, పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలంలో తమ ఇంట్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు జ్వరాల బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు గృహ అవసర వస్తువులు, పిల్లలకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, ఎస్సై జగన్మోహన్ చారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఉప సర్పంచ్‌ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం సభ్యులు మట్ట శ్రీనివాస్ గౌడ్, మామిడి కవిత, కటకం స్వప్న, ముక్కపోగుల ప్రకాష్ గౌడ్, మల్యాల్ గారి గోవర్ధన్ రెడ్డి, లక్కిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జె. లక్ష్మణ్ నాయక్, యారం రామ్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌పై వస్తున్న వదంతులను ప్రభుత్వం అధికారికంగా ఖండించాలని, అలాగే ఉప సర్పంచ్‌లకు నెలకు రూ.5,000, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం మంజూరు చేయాలని వారు కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ఏర్పాటు చేసే శిలాఫలకాలపై ఉప సర్పంచ్‌ల పేర్లు కూడా పొందుపరిచేలా మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని విన్నవించారు. వారి విజ్ఞప్తులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఫోరం ప్రతినిధులు తెలిపారు.

# అమ్మో సూరారం రోడ్డా....?

- **అనునిత్యం పైప్ లైన్ నిర్మాణ పనులు...ట్రాఫిక్ ఝూంజాటంతో**
- **ప్రయాణికుల అవసస్థలు....పద్య వ్యూహంలా రహదారి...**
- **ఈ దారిలో ప్రయాణం నరకప్రాయమే...**
- **ఇక్కడ డ్యూటీ ట్రాఫిక్ పోలీసులకు శిరోభారమే...!**





ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్:అసలే వందలాది వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా వుండే రోడ్డు అది....ఆపై అదే రోడ్డుపై నత్తనడకన సాగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు... ఇక చెప్పేదేముంది ఆ రోడ్డు వాహనదారులకు దాటలేని పద్మవ్యూహంలా మారింది. ఆ రోడ్డుగుండా ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఇక తప్పనిసరి పరిస్థితిలో ప్రతీరోజు అదే రోడ్డుగుండా రాకపోకలు సాగించేవారైతే "అమ్మోసూరారం రోడ్డా" అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎందుకంటే ఈ రోడ్డు ఎల్లవేళలా ఎదో ఒక పైప్లైన్ నిర్మాణ పనులు జరుతూనే ఉంటాయి...కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి వాహనదారులు ఇబ్బంది పడుతూనే వుంటారు..

**మూడు నెలలుగా ఇదే పరిస్థితి...:**

బాలానగర్ నుండి నర్సాపూర్ వెళ్ళే ప్రధాన రహదారిలో సూరారం చౌరస్తాలో మూడు నెలల నుండి పైప్ లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.దీంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇటీవల జోనల్ కమిషనర్, ట్రాఫిక్ ఏసిపి, పోలీసు ఉన్నతాధికారులు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి వెళ్లినా పైప్ లైన్ నిర్మాణ పనులు మాత్రం వేగంగా సాగడం లేదని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సూరారం చౌరస్తా లో ట్రాఫిక్ సమస్య తో ఉద్యోగాలకు వెళ్లేవారు, విద్యార్థులు,కళాశాలలు చాలా ఇబ్బంది పడుతున్నారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం అవుతున్నాయని అధికారులు చర్యలు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

**అనునిత్యం ఇదే తీరు....!**

ఎందుకో ఏమో గాని ప్రతీ ఏటా వర్షాకాల సమిపించే రోజుల్లో సూరారం చౌరస్తా సమీపంలో పైప్ లైన్ మరమ్మతులు జరగడం తద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తటం పరిపాటిగా మారిందని చెప్పవచ్చు.ప్రతీ సంవత్సరం ఎదో ఒక చోట రోడ్డు ఇటు వైపో అటువైపో మరమ్మతు పనులు చేస్తూనే వుంటారు.దీంతో సాయిబాబా చౌరస్తా నుండి మల్లారెడ్డి హాస్పిటల్ వరకు ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక ఇక్కడ విధులు నిర్వహించడం ట్రాఫిక్ పోలీసులకు తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు.ఇప్పటికైనా కాంట్రాక్టర్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేసేలా ప్రభుత్వ ఉన్నతాధికారులు కాంట్రాక్టర్ కు దిశా నిర్దేశం చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## మేకల మృతి భాజపాకు తీవ్ర నష్టం సంకినేని



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి : తెలంగాణ మరియదశ పోరాట నాయకులు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి భారతీయ జనతా పార్టీకి తీరని నష్టమని మాజీ శాసనసభ్యులు, భాజాపా కేంద్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంకితభావం, కృషి పట్టుదలతో ముందుకు సాగే తత్వం మేకల సొంతమన్నారు. పార్టీ ఎదుగుదలకు నిరంతరం శ్రమించారని, గడ్డిపల్లిలో నిర్వహించే మాత జాతరలో పార్టీ ఫ్లెక్సీలతో సెంట్రల్ అట్రాక్షన్ గా నిలిచేవారున్నారు. మంచి క్రమశిక్షణ గల నాయకున్ని చిన్న వయసులోనే అకాల మరణం సంభవించడం భారతీయ జనతా పార్టీకి మనోవేదన లాంటిదన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ మాజీ బోర్డు మెంబర్లు సంధ్యాల సైదులు, పోకల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి మధు, జిల్లా కార్యదర్శి తాళ్ల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పోకల రాములు, కొణతం సత్యనారాయణ రెడ్డి, అన్నారం సర్పంచ్ సుందరి రామారావు, రామినేని కృష్ణయ్య, రామినేని బిక్షమయ్య, కొప్పుల రాంరెడ్డి, చిత్తలూరి సోమయ్య, ఎడవెల్లి బాటసారి తదితరులున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం

- **వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల విజ్ఞప్తి**



ప్రజా స్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లాలో చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచు కోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలఐపీఎస్,పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా,పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 20 న జరిగే.. రెండవ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లాలో నమోదైన డిటెక్టివ్ డిపార్ట్మెంట్ కేసులు ,ఈపెట్టి కేసులు,చిన్న కేసులు,ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు,సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని, న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో.ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున,ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈఅవకాశాన్ని,వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లుట్ల ఫ్లైఓవర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- **లారీ ఢీకొని ముగ్గురు మృతి.. టైర్ మారుస్తున్న సమయంలో విషాదం.**







లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం మండలం, నెల్లుట్ల ఫ్లై ఓవర్ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో ముగ్గురు యువకులు మృతి చెందారు. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్ నుంచి దేవరుప్పుల వైపు కిరాణా సరుకులు తీసుకెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం జాతీయ రహదారి 163 పై నెల్లుట్ల బ్రిడ్జి వద్దకు చేరుకోగానే టైర్ పంక్చర్ అయింది. దీంతో వాహనం లోని వ్యక్తులు రోడ్డు పైనే టైర్ మారుస్తుండగా, వరంగల్ వైపు వెళ్తున్న ఓ లారీ వెనుక నుంచి అతివేగంగా వచ్చి అశోక్ లేలాండ్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడే ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను దేవరుప్పుల గ్రామానికి చెందిన జాట్ రోహిత్ (22), దంతాలపల్లి మండలం బీరిశెట్టి గూడెంకు చెందిన దొనికేని రాజేందర్ (27), అశోక్ లేలాండ్ వాహన డ్రైవర్ గుండాల మండలం బండ కొత్తపల్లి కి చెందిన నానుబాల మహేష్ (22)గా గుర్తించారు. సమాచారం అందుకున్న లింగాల ఘనపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామ జనరల్ ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా,అతి వేగంతో వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణ లో తేలినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎ స్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.

## నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలి

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**




జనగామ, ప్రజాస్ఫూర్తి : అటవీ పెంప కాన్ని ప్రోత్సహించడంతో పాటు పర్యా వరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్స వ కార్యక్రమం జిల్లాలో ఘనంగా ప్రారం భమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పా ఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ సమతుల్య తను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బా ధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భావితరాలకు స్వచ్ఛమైన వాయువును అందించేందుకు, అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు, గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించేందుకు వన మ హోత్సవం కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన మొక్కల నాటే లక్ష్యాల ను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు కూడా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు తమ వంతు సహకారం అందించా రు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ



ప్రజాస్ఫూర్తి , జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోనకల్ గ్రామపంచాయతీ పరిధి లోని కొత్త పుట్టిగూడ లో 20 లక్షల నిధులతో చేపట్టబోయే సి సి రోడ్ నిర్మాణం కోసం ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గురువారం రోజు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజల కోసమే పని చేస్తుందని, పనిచేసే ప్రభుత్వమే కానీ మాటలు చెప్పే ప్రభుత్వం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, అధికారి రాహుల్,మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఏ ఎం సి చైర్మెన్ లక్ష్మినారాయణ,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు రజాక్ మోసిన్ ఖాన్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందు నాయక్,టౌన్ ప్రెసిడెంట్ మంద రాజేష్ జిల్లా నాయకులు ఇసాక్, ముజాఫర్, నాయకులు రియాజుద్దీన్ మరియు సర్పంచ్ లు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీలు

- **మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు.నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న 80 మంది కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు కేటాయించారు.ప్రతి కానిస్టేబుల్‌తో ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడి వారి విల్లింగ్ స్టేషన్లు, జీవిత భాగస్వామి ఉద్యోగ స్థానం (స్పౌస్), సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు, సర్వీస్ రికార్డు, పిల్లల విద్య వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పారదర్శకమైన బదిలీల విధానం సిబ్బందిలో విశ్వాసాన్ని పెంపొందించడమేకాకుండా బాధ్యతాయుతమైన విధుల నిర్వహణకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు.ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, సూపరింటెండెంట్ వల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య అనే దీపం వెలిగితే, పేదరికం అనే చీకటి తొలగిపోతుంది."

*** విద్యా దీపాలతో భవిష్యత్తుకు వెలుగులు**



ప్రజాస్ఫూర్తి , అహ్మద్‌గూడ :అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని నిరుపేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ టు బి హెచ్కె జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రవేశాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన ఐదుగురు విద్యార్థులకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ది సిటీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, గౌతమీ హై స్కూల్‌లలో ఉచిత ప్రవేశాలు కల్పించారు.కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రవేశ పత్రాలను అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ టు బి హెచ్కె జేఏసీ అధ్యక్షుడు సందీప్, కార్యదర్శి జంగిలి శివకుమార్, సభ్యుడు రాము తదితరులు మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే అవకాశం కల్పించిన భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, లబ్ధిదారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణ మున్సి పాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభి వృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. హైదరాబాద్ మెయిన్ రోడ్ నుంచి గార్లకుంట, సూర్యాపేట రోడ్ వరకు రూ.9.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వరద నీటి కాలువ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా సెంట్ మేరీ స్కూల్ సమీ పంలో కొనసాగుతున్న కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, సంబం ధిత అధికారులతో మాట్లాడి పనుల నాణ్యతపై ఆరా తీశారు. ప్రస్తుతం అ క్కడ చేపడుతున్న పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. సెంట్ మేరీ స్కూల్ వద్ద నిర్మిస్తున్న వరద నీటి కా లువ పనులను 35 నుంచి 40 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తగిన భద్రతా చర్యలు చేపట్టా లని సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారు లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలతో పేదల సొంతింటి కల సాకారం



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : కంసాన్ పల్లి గ్రామానికి చెందిన మాల సాయిలు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహం గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే గొప్ప పథకం ఇందిరమ్మ గృహాలని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి జరుగుతోందని తెలిపారు. గృహ యజమానీ మాట్లాడుతూ, తమకు ఇందిరమ్మ గృహం మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో తమ సొంత ఇంటి కల నెరవేరిందని, ఇందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం అందించిన సహకారంతో నేడు తమ కుటుంబం సొంత ఇంటిలో గృహప్రవేశం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మును, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లేష్ కురుమ, ఎడ్ల మహేందర్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, నర్సింలు గౌడ్, వార్డు మెంబర్ చెన్నయ్య, చింతకింది సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

*** జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**

నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : నీట్ 2026 అండర్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షను తిరిగి ఈనెల 21న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.నీట్ పరీక్ష నిర్వహణకు గాను జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నల్గొండ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎల్లారెడ్డి గూడ నార్కెట్ పల్లి మండలం, అలాగే నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ,సోషల్ సైన్స్ కళాశాల, సైన్స్ కళాశాల, మరియు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మొత్తం 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఈనెల 21 న పైన పేర్కొన్న పరీక్ష కేంద్రాలలో 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ సి ఆర్ పి సి మరియు 2023 బిఎన్ఎస్ చట్టం 163వ సెక్షన్లు అమలు చేయాలని నల్గొండ నార్కెట్ పల్లి తహసిల్దార్లను ఆదేశించారు .అంతేకాక పరీక్ష నిర్వహించే 21వ తేదీ పరీక్షలు నిర్వహించే సమయమైన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు తెరిచి ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు

# పూర్వపు కల్వర్టును.. యధాతథంగా నిర్మించాలి

*** సర్వే నిర్వహించి హద్దులు నాటించాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి**

*** 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి : గతంలో మొండికుంట కాలువపై నిర్మించిన కల్వర్టును.. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని కల్వర్టు పరిమితిని తగ్గించకుండా యధాతథంగా నిర్మించాలని కోరుతూ బిజెపి చౌటుప్పల్ పట్టణ శాఖ, 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ ల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని మొండికుంట కాలువ, పలు సర్వే నెంబర్లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను బిజెపి నాయకులు సందర్శించారు. ప్రస్తుతం నిర్మాణానికి సిద్ధం చేస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుడ్డ సురేష్, పలువురు నాయకులు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని సర్వే నంబర్లు 174, 175, 176 పరిధిలో ప్రవహిస్తున్న మొండికుంట కాలువ ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2020లో మొండికుంట కాలువ స్థలం ఆక్రమణకు గురైన విషయాన్ని అప్పటి మున్సిపల్ కమిషనర్ రామ్‌దుర్గారెడ్డి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఆ సమయంలో అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించడమే కాకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 35మీటర్ల పొడవుతో కల్వర్టు, 100అడుగుల వెడల్పుతో కాలువ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చిన మాట మున్సిపల్ ప్రజలకు విధితమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అదే ప్రాంతంలో మళ్లీ ఆక్రమణలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో ప్రతిపాదించిన పరిమాణాలకు విరుద్ధంగా కనీసం 20మీటర్ల పొడవు కూడా లేని కల్వర్టు నిర్మాణం చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పట్టణంలోని 80శాతానికి పైగా మురుగునీరు, వర్షపు నీరు మొండికుంట కాలువ ద్వారానే ప్రవహిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా యధాస్థితి కొనసాగించే విధంగా తగిన పొడవు, వెడల్పుతో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. అదేవిధంగా సర్వే నంబర్లు 174, 175, 176లలో పరిమితికి మించి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, వెంటనే సర్వే నిర్వహించి సరిహద్దులు గుర్తించి, వెంటనే నాటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామనగోని శంకర్, పెద్దకొండూరు మాజీ సర్పంచ్ కాయితీ రమేష్ గౌడ్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వంగాల రామాకాంత్ గౌడ్, వరగంటి భాను, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ, మండల బీజేపీ ప్రధానకార్యదర్శి పబ్బతి శేఖర్, బాతరాజు ప్రవీణ్, పర్నె శ్రీనివాస్ రెడ్డి, కుంభ బాబు, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణితంపై పట్టు సాధిస్తే భవిష్యత్‌కు బలమైన పునాది

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

*** చౌడారం కేజీబీవీలో అన్ అకాడమీ తరగతుల ప్రారంభం**



జనగామ, ప్రజాస్ఫూర్తి : విద్యార్థులు గణితం పై ప్రత్యేక దృష్టిసారించి కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించ డం తోపాటు పేదరికాన్ని కూడా జయిం చవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం మండలం లోని చౌడారం కస్తూర్బా గాంధీ బాలిక ల విద్యాలయంలో అన్ అకాడమీ ఆ ధ్వర్యంలో ప్రత్యేక తరగతులను ప్రారం భించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో ముచ్చటించిన కలెక్టర్ వారి అభ్యా స స్థాయిని పరిశీలించి, తరగతి గదిలో స్వయంగా గణితం బోధించారు. గణి తం పట్ల భయం కాకుండా ఆసక్తి పెం పొందించుకోవాలని, గణితం, సైన్స్, సాంఘీక శాస్త్రాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ అకాడమీ నిర్వహిస్తున్న మూడు సంవత్సరాల ప్ర త్యేక శిక్షణను పూ ర్తి స్థాయిలో సద్విని యోగం చేసుకుని ఉన్నత విద్యా అవ కాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కష్టపడితేనే మంచి కెరీర్ నిర్మించుకోవచ్చని,తల్లిదం డ్రుల ఆశయాలను నెరవేర్చేలా క్రమశిక్ష ణతో చదవాలని కలెక్టర్ సూచించారు. మరిగడి జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్. పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన వి ధానం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు తదితర అంశాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనశాలను తని ఖీ చేసి,వంటను కట్టెల పొయ్యి పై నిర్వ హిస్తున్న విషయాన్ని గమనించి,కారణా లను అడిగి తెలుసుకున్నారు.స్టవ్ మర మ్మతులో ఉందని సిబ్బంది వివరించగా,వెంటనే మరమ్మతులు పూర్తి చేయించి రేపటి నుంచే స్టవ్‌పైనే వంట చేయాలని ఆదేశించారు. తరగతి గదులను సంద ర్శించి విద్యార్థులతో ముచ్చటించి,వారి చదువుల పురోగతిని తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్,పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచా యతీ కార్యదర్శిని ఆదేశించారు. వెంట నే పిచ్చిమొక్కలను తొలగించాలని, వా రం రోజుల్లో మళ్లీ తనిఖీ చేస్తానని హె చ్చరించారు. విద్యా ర్థుల క్రీడా ప్రతిభ ను పెంపొందించేందు కు కేజీబీవీలో బా స్కెట్ బాల్ కోర్టు ఏర్పా టు చేయాలని పీఈటీకి సూచించారు. అంగ న్వాడీ కేంద్రం పరిశీలించి, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, పోష కాహార స్థితిగతు లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి, ఆరోగ్య పరిస్థితులకు సంబంధించిన వివరాలను అంగన్వాడీ సిబ్బందిని అ డిగి తెలుసుకున్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్య వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేస్తూ, తక్కువ బరువు, ఎదుగుదలలో వెనుకబడిన పిల్లలను గుర్తించి, ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషకాహార సేవలు, హాజ రు నమోదు, పరిశుభ్రత, తదితర అం శాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో జీసీడీఓ గౌసియా బేగం, సంబం ధిత అధికారులు, ఉపాధ్యాయు బృం దం, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

*** జిల్లా కలెక్టర్ కె.హరిత**



ప్రజా స్ఫూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో అటవీ క్షేత్ర అధికారి కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరుప్రక్కల, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్యశాలల, పాఠశాలలు, కళాశాలలో ఆవరణలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు, ప్రజలకు అడిగిన మొక్కలు అందించాలని, మొక్కలు నాటడమే కాకుండా రక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన అటవీ రేంజ్ అధికారి రవి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నమోదు సంఖ్య 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చేలా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దం డ్రు ల కు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, అల్పాహారం, రుచి కరమైన మధ్యాహ్న భోజనంతోపాటు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను

# పరిశీలించిన ఎంపీడీవో జలందర్ రెడ్డి



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో జి జలందర్ రెడ్డి గురువారం డీఈ హౌసింగ్, ఏఈ హౌసింగ్ అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి లోతుకుంట, నర్సాయిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారుల పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల గృహావసరాలను తీర్చేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని శాశ్వత నివాస గృహాన్ని నిర్మించుకోవాలని ఎంపీడీవో జలందర్ రెడ్డి అన్నారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మరోసారి పెద్ద మనసు చాటుకున్న ప్రధానోపాధ్యాయుడు




లింగాలఘణపురం / జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం మండలం, కుందారం ఎస్సీ కాలనీ ప్రాథ మిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వర్ రెడ్డి మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సొంత ఖర్చులతో సుమారు రూ.50 వేల విలువైన యూ నిఫాంలు, స్కూల్ బ్యాగులు, స్టేషనరీ ని పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన వస్తువుల ను అందిస్తూ ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలుస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి,ఈసారి కూ డా చిన్నారులకు పలకలను అందించి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో విద్యార్థులు, వా రి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా ఎంఈఓ పి. విష్ణు మూర్తి, వార్డ్ సభ్యుడు ఉమేష్, విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యా ర్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుని సేవలను పలువురు అభినందించారు. విద్యా రం గంలో ఆయన చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియా డారు.

# ప్రైవేటు స్కూల్స్ లో అధిక ఫీజులను నియంత్రణ చేయాలి

*** విద్యా హక్కు చట్టం -2009 ని అమలు చేయాలి**

*** టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులపై నియంత్రం లేదని, ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజులు కట్టలేక చాలామంది మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించలేని పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సూర్యాపేటలో విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారంగా మారిందని, చాలా పాఠశాలలో అడ్డగోలుగా ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు. కొన్ని పాఠశాలలో మధ్యతరగతి వారు తమ పిల్లలను చదివించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. జిల్లా లోని పాఠశాలలో విద్యాహక్కు చట్టం 2009 ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని జిల్లాలో కచ్చితంగా అమలు చేయాలని అందుకోసం తాము పోరాటం చేస్తామని అన్నారు. పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కును జిల్లా యంత్రాంగం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులతో పాటు పుస్తకాలు ఇంకా యూనిఫాంలు స్టేషనరీ బలవంతంగా అంట కడుతున్నారని, వీటి కోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వీటి పై జిల్లా యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు. ప్రైవేటు స్కూల్స్ లో పేరెంట్స్ కమిటీని పొలిటికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఫీజులపై కచ్చితంగా నియంత్రణ చేయాలని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ విద్యార్థి విభాగం ఆధర్యంలో అన్ని పాఠశాలలో తాము ఆందోళన చేస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేయాలని, మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేసి పరిశుభ్రంగా ఉంచడానికి తగిన సిబ్బంది నియమించాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ను వెంటనే తొలగించాలి

* **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి**



హుస్నాబాద్, ప్రజాస్పూర్తి : ఖరీఫ్ సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వ ఆన్ లైన్ విధానం ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడం 48 గంటల లోపే యూరియా బస్తాలు తీసుకోవాలని తెలియక పోవడం వల్ల యూరియా బస్తాల కొసం రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం అన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానం తెలియక పోవడంతో యూరియా బస్తాలు బుకింగ్ సరిగ్గా అవ్వక పోగా పైగా రైతులకు ఎకరాకు 2 బస్తాల యూరియా ఇవ్వడం వల్ల రైతులు అష్ట కష్టాలు పడుతున్నాందున ఎకరాకు 3 బస్తాల యూరియా ఇచ్చి అన్ లైన్ విధానం రద్దు చేసేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే రైతులకు గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని గడిపె మల్లేశ్ విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రానికి శాశ్వత స్థలాన్ని కేటాయించాలని వినతి

* **గిర్కాటి నిరంజన్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్పూర్తి: దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి శాశ్వతంగా స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ వీరాబాయికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిర్కాటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో, ఇతర స్థలాన్ని అద్దెకు తీసుకొని కొనుగోలు కేంద్రం నిర్వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీంతో అదనపు ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 5లో ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. రైతుల సౌకర్యార్థం గ్రామంలోనే శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రానికి అవసరమైన ప్రభుత్వ భూమిని కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కు అందజేత




నల్లగొండ,ప్రజాస్పూర్తి : వాసవి కుటుంబ సురక్ష పథకం లో సభ్యుడైన, సీనియర్ సిటిజన్ బూరుగు చంద్రయ్య మరణించడంతో ఆయన భార్య అయిన బూరుగు కస్తూరిబాయికి వాసవి కుటుంబ సురక్ష పథకం నుండి 5 లక్షల రూపాయల చెక్కును గురువారం వాసవి క్లబ్ గవర్నర్ వీరెల్లి సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ కుటుంబ సంరక్షణ పథకం లో చేరిన సభ్యులు మరణిస్తే ఈ పథకం నుండి నగదు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే ఈ పథకంలో వేల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ సి ఆఫీసర్స్ తో పాటు, కె సి జి ఎఫ్ వాసవి గౌరవాధ్యక్షులు గజవెల్లి సత్తయ్య సీనియర్ సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగిరికొండ గోవర్ధన్ కార్యదర్శి మురారి శెట్టి కృష్ణయ్య కోశాధికారి గజవెల్లి యాదయ్య లు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా ఉప సర్పంచ్ ఫోరం నూతన కమిటీ ఏర్పాటు



సిద్దిపేట , ప్రజాస్పూర్తి : సిద్దిపేట జిల్లా ఉప సర్పంచ్ ఫోరం నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న ఆధ్వర్యంలో జిల్లా ఉప సర్పంచ్ ఫోరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జిల్లా ఉప సర్పంచ్‌ల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా మదూరి రాజు , ఉపాధ్యక్షులుగా మెరుపుల బాలరాజు గౌడ్ , ధమ్మాగొని ప్రవీణ్ గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శంకర్, జనరల్ సెక్రటరీగా గణపురం రమేష్ లు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌ల హక్కుల సాధన, చెక్ పవర్ పునరుద్ధరణ, గ్రామాభివృద్ధి , ఉప సర్పంచ్‌ల గౌరవ పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు ఉప సర్పంచ్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

* **సాదుల శ్రీనివాస్, అజయ్ సారధి రెడ్డి, గౌని ఐలయ్య డిమాండ్**




మహబూబాబాద్, ప్రజాస్పూర్తి : గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతలు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వామపక్షాల నేతలు సాదుల శ్రీనివాస్, బి అజయ్ సారధి రెడ్డి, గౌని ఐలయ్య లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కేసులు, నల్లచట్టాల కేసులలో వాపక్షాలనేతలు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది ఉద్యమకారులు,సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, వామపక్ష పార్టీల నేతలపై అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధానికి గురి చేశారన్నారు. అయినా కూడా బెదరకుండా రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ పై తిరుగుబాటు చేశారని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తే అక్రమ కేసులు పెట్టి జైలకు పంపాడు అన్నారు. మోడీ తీసుకువచ్చిన నల్ల చట్టాలు రద్దు చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తే కేసులు పెట్టారన్నారు. మహబూబాబాద్ జిల్లాలో వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేసే వరకు పోరాటం ఆగదు అన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. వామపక్ష పార్టీల నేతలు పెరుగు కుమార్, రేశపల్లి నవీన్,గుణగంటి రాజన్న, వీరయ్య, ఆకుల రాజు, చొప్పరి శేఖర్, మంద శంకర్, ఎర్రోజు పద్మ, సమ్మెట రాజమౌళి, బాబు, ఎండి అలీమా, తండా మాధవి, తండ వినోద, రావుల రాజు, కాజా మియా, షంషీర్,శ్రీలత, రాములు, ఐలయ్య, రమేష్ బాబు, వెంకన్న, శ్రీనివాస్ లు కోర్టుకు హాజరైనారు.

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో

# విద్యార్థుల అడ్మిషన్లు పెరిగేందుకు కృషి చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్పూర్తి : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లు పెరిగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. ప్రభుత్వ (బాలుర) జూనియర్ కళాశాల ను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లు,విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కళాశాలలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసిన సందర్భంలో కళాశాల ఆవరణలో నీరు చేరుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లగా వెంటనే స్పందించి నీరు చేరుతున్న ప్రదేశంలో సంపు ఏర్పాటు చేసి మోటార్ ద్వారా ఆ నీటిని బయటికి పంపించ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు మంచినీటి సమస్యని గురించి వారి దృష్టికి తీసుకెళ్లగా ఆర్వో ప్లాంట్ ను వెంటనే బాగు చేయాలని సంబంధిత అధికారులతో అన్నారు.నాబార్డు నిధులతో త్వరలో ఎడ్యుకేషన్ హబ్ మంజూరు కాబోతుందని అంతవరకు ప్రస్తుతం ఉన్న గదులలో తరగతులు నిర్వహించాలని అన్నారు. వనమహోత్సవం సందర్భంగా కళా శాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి మదార్ గౌడ్, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డీపీ గణేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అరుణ్ కుమార్,డి.ఇ, కళాశాల అకడమిక్ ఆఫీసర్ నయీమ్ పాష,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి సురేందర్,అధ్యాపకులు షాహిద్, నాగిరెడ్డి, అప్పారావు,సుశీల ,శివ,అయేషా,సారయ్య, బాలరాజు, రాజశేఖర్, లైబ్రేరియన్ హాలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి కట్ట వేసి చెరువులోకి నీరు చేరకుండా

# అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



చౌటుప్పల్, ప్రజాస్పూర్తి: చెరువులోకి నీరు రాకుండా అక్రమంగా మట్టిని కట్టగా నింపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నవయుగ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో శేఖర్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ చెరువు భూమిలో అక్రమంగా పెద్ద ఎత్తున మట్టిని నింపారని పేర్కొన్నారు. చెరువులోకి నీరు రాకుండా అడ్డుకట్ట వేసే విధంగా మట్టిని పెద్ద ఎత్తున అక్రమంగా నింపడం సరైంది కాదని పేర్కొన్నారు. కొండల మధ్య నుంచి వచ్చే నీరు నాగారం చెరువులోకి చేరుతుందని, అక్రమంగా మట్టిని కట్టగా నింపడంతో నీరు రావడం లేదని ఆరోపించారు. నాగారం చెరువు నిండితే గొలుసు చేరువైన తంగడపల్లి చెరువులోకి నీరు వెళుతుందని పేర్కొన్నారు. చెరువు ఒకసారి నిండితే మూడు సంవత్సరాల వరకు చుట్టుపక్కల గ్రామాలైన పీపల్ పహడ్, అల్లాపురం, కొయ్యలగూడెం గ్రామాలకు సాగు నీరు సమృద్ధిగా అందుతుందని పేర్కొన్నారు. చెరువులోకి నీరు రాకుండా అడ్డుకోవడంతో, భవిష్యత్తులో నాగారంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో తీవ్ర నీటి కరువు ఏర్పడుతుందని, తద్వారా రైతులు సేద్యం చేయడం కష్టతరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు భూమిలో కట్టగా నింపిన మట్టిని పూర్తిగా తొలగించి, కుచించుకుపోయిన చెరువు సామర్థ్యాన్ని యధాతథంగా మార్చాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యుడు ఊదరి రమేష్, నవయుగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొమ్మ బిక్షమయ్య, కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, నాయకులు బొమ్మ రాములు, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా

# మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



నల్లగొండ, ప్రజాస్పూర్తి : వన మహోత్సవంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం జిల్లాలో 57 లక్షల 70 వేల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నామని, ఈ రోజునుండి రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం అయిందన్నారు. ఇంటింటికి 6 మొక్కలు నాటలని పార్కులు,రోడ్ సైడ్ మొక్కలు నాటాలని సూచించారు. నల్గొండ కార్పొరేషన్ లో అనేక ఓపెన్ ప్లాట్స్ ఉన్నాయి.అక్కడ మొక్కలు నాటాలన్నారు. లతీఫ్ సాబ్ గుట్ట పై ఎలాంటి మొక్కలు నాటాలో డి ఎఫ్ ఓ కార్యాచరణ రూపొందిస్తున్నారని చెప్పారు. ఈ సంవత్సరం కార్పొరేషన్ ఆధ్వర్యంలో 1.65 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు మానవ మనుగడ కు మూలమన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో మహిళల పాత్ర ముఖ్యం. ఇంటి ఆవరణలో మొక్కలు నాటలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో గత సంవత్సరం 90 శాతం మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించాం.ఈ సంవత్సరం 100 లక్ష్యాలు సాధిస్తాం అని అన్నారు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో 5000 కోట్ల మొక్కలు అవసరం అని నిర్మాణాల వల్ల మొక్కలు పెంచడం లేదన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. నీరు,ఆహారం కలుషితం కాకుండా మొక్కలు నాటాలని, గుట్టలపై కూడా మొక్కలు నాటాలి.ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి.అందరూ పరిశుభ్రతతో పాటు, మొక్కలు నాటాలి. మొక్కలు నాటి పెంచి పోషించాలన్నారు. డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ,డీప్ ఓ రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జె సి శ్రీనివాస్,కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, డి ఐ ఈ ఓ దశ్రు నాయక్, తదితరులు ఉన్నారు.

# వినాయక నగర్‌లో చోరీ.. బంగారం, వెండి అపహరణ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్పూర్తి : జిల్లా కేంద్రంలోని మంజూనగర్ సమీపంలోని 9వ వార్డు శ్రీ వినాయక కాలని (వెంగళరావు కాలనీ) లో దొంగలు బీభత్సం సృష్టించారు. కాలనీలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు ముద్దమల్ల నరసింహస్వామి కుటుంబ సభ్యులు పనిమీద హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని మంగళవారం ఉదయం హైదరాబాద్‌కు వెళ్లి బుధవారం సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఇంట్లో వస్తువులు చిందరవందరగా కనిపించడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. ఆర్చ్ ద్వారం పక్కనున్న వెంటిలేషన్ కిటికీ స్క్రూలను తొలగించి ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు సుమారు 2 తులాల బంగారం, 35 తులాల వెండిని అపహరించినట్లు తెలిసింది. బాధితుడు పోలీసులకు సమాచారం అందించగా, ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో కాలనీవాసులు ఆందోళనకు గురయ్యారు. ప్రజలు,కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# ఈనెల 13 నుంచి యోగా పై అవగాహన కార్యక్రమాలు



ప్రజా స్పూర్తి, కూసుమంచి: యోగాను తమ రోజువారీ జీవన విధానంలో ఒక భాగం కావాలని ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యురాలు పోరిక జ్యోతి, యోగా శిక్షకురాలు మాధవి పేర్కొన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హోమియో వైద్యశాలలో గురువారం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుంచి అధికమించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఐ.రామకృష్ణ, వి.రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# హరిత భూపాలపల్లికి శ్రీకారం

* **వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్**



జయశంకర్భూపాలపల్లి జిల్లా ,(ప్రజా స్పూర్తి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో హరితవనాల విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. మొక్కలు మనిషి జీవనాధారమని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. వనమహోత్సవం కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రకృతి పరిరక్షణకు సమాజం తీసుకోవాల్సిన సంకల్పానికి ప్రతీక అని వారు అన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ప్రభాకర్, డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి, అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.నేటి మొక్కే రేపటి మహావృక్షం.. హరిత భూపాలపల్లి నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలి” అని అధికారులు పిలుపునిచ్చారు.

# సామాజిక న్యాయం – రాజ్యాధికారం కోసం 26న భారీ బహిరంగ సభ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్పూర్తి): సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధన లక్ష్యంగా జూన్ 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ పిలుపునిచ్చారు. ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ సభకు జిల్లాలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరుతూ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ కు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన వాటా, హక్కులు, అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ఉద్యమం సాగుతోందన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో అమలుకావాలంటే ప్రజల్లో మరింత చైతన్యం అవసరమని పేర్కొన్నారు.తెలంగాణలో మెజారిటీగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తమ హక్కుల సాధన కోసం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న చైతన్య కార్యక్రమాల్లో భాగంగా భూపాలపల్లిలో నిర్వహించనున్న ఈ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సామల శ్రీనివాస్, కుసుమ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు గురువారం బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా బానోత్ లాల్‌సింగ్, వైస్ చైర్మన్‌గా భూక్య జనార్ధన్, డైరెక్టర్లుగా అజ్మీరా అము, జోగ రామయ్య, మాళోత్ అశోక్ బాబు, బానోత్ రవి, తేజావత్ శివ, ఊకే నాగేశ్వరరావు, తేజావత్ రవికుమార్, వాడె లక్ష్మి, ఇస్లావత్ హరిలాల్, సపావట్ రవి, కంభంపాటి రమేష్, సత్యనారాయణలను నియమించగా, చైర్మన్‌తోపాటు పలువురు డైరెక్టర్లు లక్ష్మీదేవిపల్లి మండలంలోని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డులో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వారికి అభినందనలు తెలిపారు.

**– బంజారాల నియామకం పట్ల హర్షం: జేఏసీ వైస్ చైర్మన్ వీరూ నాయక్**

కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్‌గా బానోత్ లాల్ సింగ్, డైరెక్టర్లుగా మాళోత్ అశోక్ బాబు, అజ్మీరా అము నాయక్, తేజావత్ రవి కుమార్, ఇస్లావత్ హరిలాల్‌లతోపాటు మరికొందరు బంజారాలను నియమించడం హర్షణీయమని బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన వారిని జేఏసీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరునాయక్ మాట్లాడుతూ నామినేటెడ్ పదవులకు జిల్లా నుండి బంజారాలను ఎంపిక చేయడం పట్ల యావత్ బంజారాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఏ ఒక్క బంజారా వ్యక్తి ప్రజాప్రతినిధిగా పదవుల్లో లేకపోవడంతో తమ యొక్క ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ సందర్భంలో కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లుగా లంబాడా సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించడం హర్షించతగ్గ విషయమని చెప్పారు. నియామకానికి కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాళోత్ శివ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజి నాయక్, భారతీయ బోర్ బంజార పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గా ప్రసాద్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు భట్టు హుస్సేన్ నాయక్, సేవాలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ జిల్లా కార్యదర్శి వేణు, హాతీరాం, గణేష్, మాళోత్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 89 కేజీల గంజాయి పట్టివేత



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిలాల్లోని అన్నపురెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు గురువారం అన్నపురెడ్డిపల్లి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుండి ఒరిస్సాకు కారులో గంజాయిని రవాణా చేస్తుండటాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మహమ్మద్ రషీద్ చెరియండి, శ్రీరాజ్ కుంజివీటిల్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 89 కేజీల గంజాయి, ఒక సెల్‌ఫోన్, కార్‌ను స్వాధీనం చేసుకోగా హర్షద్ టి.సి, సజ్జద్, కిషోర్ అనే నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కు అందజేత




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : వాసవి కుటుంబ సురక్ష పథకం లో సభ్యుడైన, సీనియర్ సిటిజన్ బూరుగు చంద్రయ్య మరణించడంతో ఆయన భార్య అయిన బూరుగు కస్తూరిబాయికి వాసవి కుటుంబ సురక్ష పథకం నుండి 5 లక్షల రూపాయల చెక్కును గురువారం వాసవి క్లబ్ గవర్నర్ వీరెల్లి సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ కుటుంబ సంరక్షణ పథకం లో చేరిన సభ్యులు మరణిస్తే ఈ పథకం నుండి నగదు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే ఈ పథకంలో వేల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ సి ఆఫీసర్స్ తో పాటు, కె సి జి ఎఫ్ వాసవి గౌరవాధ్యక్షులు గజవెల్లి సత్తయ్య సీనియర్ సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగిరికొండ గోవర్ధన్ కార్యదర్శి మురారి శెట్టి కృష్ణయ్య కోశాధికారి గజవెల్లి యాదయ్య లు పాల్గొన్నారు.

## యోగా డేని విజయవంతం చేయండి

*** జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**



నల్లగొండ,ప్రజాస్ఫూర్తి : ఈనెల 21వ తేదీన జరిగే యోగా డేని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఔట్డోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 6 గంటలకు జరిగే యోగా డే పోస్టర్ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ యోగా డేలో అధికారులతో పాటు యోగ క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని సామూహిక యోగా కార్యక్రమం లో పాల్గొన లని, యోగ డే ని పండుగ వాతావరణంల నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడ అధికారి అక్బర్ అలీ, ఆయుష్ డాక్టర్లు బుష్రా రుచిత, డిపిఎం కళ్యాణ్, యోగా గురువులు శ్యాంసుందర్, కరుణాకర్, రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్ కుమార్, శివ, మంజునాథ్, జ్యోతి, బజరంగ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు, హాజరు పెంచాలి

*** చల్లగరిక పాఠశాలల తనిఖీలో కలెక్టర్ రాహుల్ శర్మ**



చిట్యాల, ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్)తో పాటు హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం చిట్యాల మండలం చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, మధ్యాహ్న భోజనశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వేసవి సెలవుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతులు మెరుగ్గా ఉన్నప్పటికీ హాజరు శాతం తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, హాజరు పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్, వారి చదువుపై పలు ప్రశ్నలు అడిగి జ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచి, లైబ్రరీ కార్డుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వంట సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంతరావు, ఎంపీడీఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ జంపయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నో అడ్మిషన్.. బోర్డు

*** పిన్లాండ్లో శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు**



ప్రజాస్ఫూర్తి, జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అక్కపల్లిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున నో అడ్మిషన్ బోర్డు దర్శనమైంది. సాధారణంగా కార్పొరేట్ పాఠశాలలో కనిపించాల్సిన నో అడ్మిషన్ బోర్డు ప్రభుత్వ పాఠశాలలో కనిపించడంతో ప్రజలందరూ నివ్వెర పోతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ని వివరణ కోరగా పాఠశాల ప్రారంభమైన 4 రోజులకే 125 మంది చేరారని, నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు ఉన్న ఈ ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 375 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు అని తెలిపారు. గత సంవత్సరం 250 మంది విద్యార్థులు చదువుకున్నారు, ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య 375 కి పెరిగిందని అందువలననే పాఠశాల ముందర నో అడ్మిషన్ అని బోర్డు పెట్టామని తెలిపారు . ఈ పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ ఫిన్లాండ్లో శిక్షణ ఉంది రావడం విశేషం, ఆ ఇంగ్లీష్ మీడియం స్కూల్లోని ప్రీ ప్రైమరీ తరగతి గదిలో దాతల సహకారంతో ఏసీ,ప్రతి తరగతి గదిలో టీవీలు,దిక్సూచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎన్‌ఆర్‌ఐ భూముల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నారు.డేస్క్ బెంచీలు, మినరల్ వాటర్ ప్లాంట్ తో పాటు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న తరగతి గదులకు అదనంగా మరో 2 గదులు అవసరం ఉన్నాయి.పాఠశాలలో ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులతో పాటు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా, అమ్మ ఆదర్శ కమిటి ఆధ్వర్యంలో 6 గురు విద్యా వాలంటీర్లను పనిచేస్తున్నారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఏప్రిల్ లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ. 25 లక్షలు మంజూరు చేశారు.నిర్మాణ పనులు ప్రారంభించవలసి ఉంది.

## హరిత భూపాలపల్లికి శ్రీకారం..

*** వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో హరితవనాల విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. మొక్కలు మనిషి జీవనాధారమని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. వనమహోత్సవం కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రకృతి పరిరక్షణకు సమాజం తీసుకోవాల్సిన సంకల్పానికి ప్రతీక అని వారు అన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ప్రభాకర్, డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి, అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు."నేటి మొక్కే రేపటి మహావృక్షం.. హరిత భూపాలపల్లి నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలి" అని అధికారులు పిలుపునిచ్చారు.

## మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యంత అరుదైన అత్యవసర శస్త్రచికిత్స




నల్లగొండ,ప్రజాస్ఫూర్తి : మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్, బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగి ప్రాణాలను కాపాడినట్లు యశోద హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ శ్రీపతి తెలిపారు. గురువారం స్థానిక శాలిని రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన వుయ్యాల నర్సింహ అనే రోగి గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు దిగువ భాగ నొప్పి,వణుకులతో కూడిన జ్వరం, ఆకలి లేకపోవడం,మల విసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. ఇతర ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. సమగ్ర వైద్య పరీక్షలు, స్కానింగ్, ల్యాబ్ పరిశోధనల అనంతరం రోగికి సెప్సిస్ విత్ ఎం ఓ డి స్ , సీకల్ పర్ఫొరేషన్ (పేగు చీలిక), అప్పెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. అత్యంత అరుదైన అత్యాధునిక అత్యవసర శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు. డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో రోగికి ఎమర్జెన్సీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ + రైట్ హెమికోలెక్టమీ + ఇలియోట్రాన్స్‌వర్స్ సైడ్ టు సైడ్ అనాస్టమోసిస్ ఈ శస్త్రచికిత్సను జనరల్ అనస్థీషియా కింద విజయవంతంగా నిర్వహించారు.అత్యంత ప్రమాదకర అత్యవసర శస్త్రచికిత్స అనంతరం రోగి విజయవంతంగా కోలుకున్నాడు, ఈ సమావేశంలో డాక్టర్ కళాధర్ డాక్టర్ గుప్తా శశిధర్ రెడ్డి ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాసరెడ్డి,చిదుర శ్రీనివాస్, ఏ వాసు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**– ప్రెస్‌క్లబ్‌ను పునఃప్రారంభంలో ఎమ్మెల్యే కూనంనేని**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయమై పలుమార్లు సీఎంతోనూ మాట్లాడనని చెప్పారు. కొత్తగూడెం పట్టణం రైటర్‌బస్తీలోగల ప్రెస్ క్లబ్‌ను కూనంనేని గురువారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు. జర్నలిస్టుల కోసం కొత్తగూడెంలో పది ఎకరాల స్థలాన్ని ఇతరత్రా వాటికి కేటాయించకుండా కాపాడుతున్నానన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానన్నారు. నగరంలో సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పోతు రాజేందర్, లోగాని శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్, ఈశ్వర్, జునుమాల రమేష్, కల్లోజి శ్రీనివాస్, మోటమర్రి రామకృష్ణ, శంకర్, లక్ష్మణ్, అఫ్జల్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

*** డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి**

*** సూర్యాపేటలో ఘనంగా వనమహోత్సవం**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో వనమహోత్సవ వేడుకలు గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) దామోదర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) జె.ఆదిత్య సిబ్బందితో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటిని కేవలం నాటడమే కాకుండా రక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అడవుల రక్షణ అందరి కర్తవ్యమని, ఎవరైనా చట్టవిరుద్ధంగా చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మంజుల, సైదులు, అటవీ శాఖ సిబ్బంది మరియు పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

*** ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్**




వలిగొండ, ప్రజాస్ఫూర్తి : మండల కేంద్రంలోని అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల పై యూచర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి భాస్కర్ కి గురువారంవినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగాఅధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రైవేట్ పాఠశాలలలో బుక్స్, యూనిఫామ్ తదితర వస్తువుల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని వారు మండిపడ్డారు వెంటనే ప్రవేటు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఎంఈఓ కి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మారోజు నరసింహాచారి, ఏఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్, ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు బాలగోని మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం 108 వాహనం అంబులెన్స్) ని ఆకస్మికంగా తనికీ చేసిన పి.ఎమ్. సామ్రాట్



ప్రజాస్ఫూర్తి , జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలం 108 (అంబులెన్స్) వాహనమును గురువారం రోజున పీఎం సామ్రాట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. (108) వాహనం లోని పరికరాలని, మందులను పరిశీలించి 108 వాహన సిబ్బందికి తగిన సూచనలు తెలియజేశారు. జన్నారం మండలం ప్రజలు 108 వాహనం (అంబులెన్స్ ) ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ వాహనం సిబ్బంది ఈ.ఎం.టి జె రమేష్ పైలట్ హరీష్ కుమార్ లు పాల్గొన్నారు

# రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి

*** మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని, జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం 6300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో యూరియా సరఫరా విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కోసం యాప్ రూపొందించడం జరిగిందని రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకుని సమయానికి అనుగుణంగా డీలర్స్ దగ్గరకు వెళ్లి అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకువచ్చన్నారు. యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదని ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్, మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదనీ ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు.రైతులు సమన్వయం పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా రైతు సేవ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు.రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు.వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని సూచించారు.

# పవన్‌కల్యాణ్‌పై కేసు ఎందుకు పెట్టలేదు? : కవిత




రాంపూర్ (కరీంనగర్): ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు.

# వర్షాకాల పంటల సాగుకు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో వానాకాలం పంటల సాగుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖ లను,గౌరవ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ,జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ యొక్క సమీక్ష సమావేశం లో ఎరువుల నిల్వలు మరియు ఎరువులు కొనుగోలు కోసం రూపొందించిన యాప్ పై సమీక్షించి , జిల్లాలో యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయని ఎలాంటి కొరతలు లేకుండా యూరియా ను ముందుగానే తెప్పించ వలసింది గా ,జిల్లా వ్యవసాయ అధికారి నీ ఆదేశించారు. యూరియా యాప్ ను రైతులు అందరూ సక్రమంగా వినియోగించే విధంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. యూరియా యాప్ లో ఒక ఎకరానికి 2 యూరియా బస్తాలు అందుబాటులో ఉంచడం జరుగుతుంది అని తెలియచేశారు. తదుపరి ఫార్మర్ రిజిస్ట్రీ గురించి సమీక్ష నిర్వహించి, ఇప్పటి వరకు జిల్లాలో 67 శాతం పూర్తి అయింది అని మిగతా 23 శాతం కూడా పూర్తి చేయాల్సింది గా మండల వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రైతు అందరూ స్వచందగా ముందుకు వచ్చి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాల్సింది గా ,రైతులని విజ్ఞప్తి చేశారు,మరియు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని యెడల ,రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందుటకు అర్హులు కారు అని తెలియచేశారు. తదుపరి ప్రభావం వలన వర్షాభావ పరిస్థితుల దృశ్య పంట మార్పిడి చేసుకోవాల్సింది గా , రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ వానకాలానికి 47,000 ఎకరాల కంది సాగు , లక్ష్యని నిర్దేశించారు. తప్పని పరిస్థితుల్లో, వరి పంట సాగుకు సన్న రకాల మాత్రమే సాగు చేయాల్సిందా గా సూచించారు. ఈ జూమ్ సమీక్ష సమావేశంలో, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , మరియు అదనపు కలెక్టర్ వెంక రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి రమణ రెడ్డి ,జిల్లా ఉద్యాన వన శాఖ , పట్టు పారిశ్రామ అధికారిని హేమలత , సహాయ వ్యవసాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారులు,మండల ఉద్యాన వన శాఖ అధికారులుపాల్గొన్నారు.

# ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ : గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగినప్పుడే గ్రామాభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని ఉమ్మెంత్యాల గ్రామంలో గురువారం మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

*** రూ. 2.46 కోట్లతో రోడ్డు పనుల ప్రారంభం**

విగ్రహ ప్రతిష్టాపన అనంతరం గ్రామంలో సుమారు రూ. 2.46 కోట్ల భారీ నిధులతో చేపట్టనున్న బీటీ రీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకర్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న ఉమ్మెంత్యాల రోడ్డు సమస్యకు నేటితో మోక్షం లభించిందని, నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పార్టీ నాయకులు కేకే, వివిధ గ్రామాల సర్పంచులు, ఉమ్మెంత్యాల గ్రామస్తులు ఆనంద్, జి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఎం రామచంద్రయ్య, భూపాల్ గౌడ్, ఏ నరసింహులు, కే రాజు ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు దుర్మార్గమైన చర్య

*** ప్రతి పక్షాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: మెదక్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తెల్లవారుజామున 5 గంటల నుంచే ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు విమర్శించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కారణం చెప్పకుండా ఉదయం నుంచే పలువురు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అనంతరం సీఎం నివాసం ముట్టడి చేసే అవకాశముందని భావించి ముందస్తు అరెస్టులు చేసినట్లు పోలీసులు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అరెస్టులు కొత్త కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులు, లాఠీచార్జీలు, కేసులు, తూటాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. లాఠీలు, తూటాలు, అరెస్టులకు తమ పార్టీ నాయకులు భయపడరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులపై దృష్టిసారించడం సరికాదని విమర్శించారు. అరెస్టయిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీద. కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు ప్రభు రెడ్డి, తదితరులు ఉన్నారు.

# విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది

*** భాష్యం స్కూల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**




ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. గురువారం లాలాపహాడ్ చౌరస్తాలో భాష్యం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించే విధంగా విద్యాసంస్థలు కృషి చేయాలని సూచించారు.లాలాపహాడ్ ప్రాంతంలో భాష్యం స్కూల్ ప్రారంభం కావడం విద్యాభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భాష్యం యాజమాన్యం,కొందర్గు మాజీ జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు కోనేరు నర్సింగరావు,మాజీ సర్పంచులు గోపాల్ నాయక్,హరినాయక్ నాయకులు సంజీవ రెడ్డి,రమేష్ నాయక్, మన్య, నర్సిములు,శ్రీరా ములు యాదవ్,రమేష్ యాదవ్ అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ 'నీట్' విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

హైదరాబాద్: తెలంగాణలోనూ నీట్ యూజీ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఏపీలో నీట్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో ఈనెల 30న

# రైతు భరోసా నిధుల విడుదల





హైదరాబాద్: రైతు భరోసా నిధులను ఈనెల 30న విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే బహిరంగ సభలో నిధులను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. వానా కాలం సాగుకు సంబంధించిన ఈ నిధులను 10 రోజుల్లో జమ చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు.

## రైతు భరోసా నిధుల విడుదలకు డేట్ ఫిక్స్..

# కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన ఉత్తమ్



హైదరాబాద్ : తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు జరిగిన కీలక కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ భేటీ వివరాలను భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. "వానాకాలం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయించింది. జూన్ 30వ తేదీన మధిరలో నిర్వహించబోయే 'రైతు సమ్మేళనం' బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను నేరుగా విడుదల చేస్తారు. మార్కెట్ డిమాండ్ మేరకు 7 రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని కూడా కేబినెట్ నిర్ణయించింది" అని తెలిపారు. తెలంగాణ నుండి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడం సరికాదని అన్నారు.. ఎరువుల కోటా, రామగుండం యూరియాలో రాష్ట్రానికి సింహభాగం కేటాయింపు, హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 అనుమతులు, ఐఆర్ఎఫ్ సీ రుణాల విడుదలపై త్వరలోనే మంత్రుల బృందం ఢిల్లీ వెళ్లనుందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం బీజేపీ ఎంపీలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. జూన్ 21న జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇకపై అంతా డిజిటల్ కేబినెట్ నిర్వహిస్తామన్నారు.




# ఒడిశాలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్

హైదరాబాద్: గంజాయి సరఫరా చేస్తున్న ముఠాలపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. దాదాపు 500 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలో దొరికిన ముఠాల లింక్ ఆధారంగా ఒడిశా వెళ్లిన ఈగల్ ఫోర్స్ టీమ్.. బలిమెల నుంచి జయపూర్ వరకు 80 కిలోమీటర్లు వెంబడించి గంజాయి తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుంది. పోలీసులు వెంబడించడంతో బొలెరో డ్రైవర్ వాహనాన్ని వదిలేసి పరారయ్యాడు. వాహనంలో వివిధ ప్యాకెట్లుగా ఉన్న 500 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనం ఒడిశాలోని గాంధీనగర్ వాసి అమీర్ అలీఖాన్ పేరుతో ఉన్నట్టు గుర్తించారు.

# ఎస్‌బీఐ పిటిషన్.. రాయదుర్గంలో భూముల వేలంపై హైకోర్టు స్టే



హైదరాబాద్: రాయదుర్గంలోని టీజీఐఐసీ భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. సర్వే నంబర్ 83/1లో ఇటీవల నిర్వహించిన భూముల వేలంపై 3 వారాలు స్టే విధించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఎస్‌బీఐ మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురి మృతి

హైదరాబాద్: రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

*** కారును ఢీకొన్న లారీ: ముగ్గురి మృతి**

మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లిమురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.